# నైస్ ఫౌండేషన్

## ఎక్సెలెన్స్ ఇన్ హెల్త్ కేర్

భగవంతుడు ప్రాణం పోస్తాడు. వైద్యుడు ప్రాణాలు నిలుపుతాడు. అందుకే మన సమాజంలో డాక్టర్‌ను దేవుడితో సమానంగా ఆరాధిస్తారు.

అయితే ఈరోజుల్లో వైద్యం చాలా ఖరీదైన వ్యవహారంగా మారింది. అందుకే...నిరుపేదలకు ఉచితంగా, ఇతరులకు నామమాత్రపు ఫీజుతో

అవసరమైన వైద్య చికిత్సలు అందించడానికి ఏర్పాటైన ఫౌండేషన్...నైస్. ప్రధానంగా నిరుపేద బాలికలు, గర్భిణీలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతోంది ఈ ఫౌండేషన్. డాక్టర్ రెడ్డీస్ సహకారంతో కమ్యూనిటి హెల్త్ ఇంటర్‌వెన్షన్ ప్లాన్ పేరుతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలో గ్రామాలకు వెళ్లి గిరిజన స్త్రీలు, పిల్లలకు ఉచితంగా వైద్య సేవలందిస్తున్నారు నైస్ ఫౌండేషన్ నిర్వాహకులు. నల్గొండ, విజయనగరం విశాఖపట్నం జిల్లాల్లోని 160 గ్రామాల్లో ఉచిత వైద్య సేవలందిస్తూ అక్కడి ప్రజల మనసు చూరగొన్నారు. పలు గ్రామాల్లో మంచానికే పరిమితమైన పేషంట్స్‌కు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా సరఫరా చేస్తున్నారు. అంతేకాదు...

అయిదు మండలాల్లో ఉన్న 256 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులకు అన్నిరకాల వైద్య సేవలను ఉచితంగా అందచేస్తూ తమవంతు సామాజిక బాధ్యతను నెరవేరుస్తున్నారు. శిశు మరణాలకు అడ్డుకట్ట వేయాలనే

ఆశయంతో నవజాత శిశువుల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతను ఇస్తోంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నైస్ హాస్పిటల్. లాభాపేక్ష లేకుండా అతి తక్కువ ఫీజుతో నాణ్యమైన వైద్య చికిత్సలు అందిస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటున్న నైస్ ఫౌండేషన్ ను 2017 సంవత్సరానికిగాను హెల్త్‌కేర్ రంగంలో సాక్షి ఎక్సలెన్స్ అవార్డుతో సత్కరిస్తోంది సాక్షి మీడియా గ్రూప్.